



[illegible]
పారుతున్న నదికేసి చూశాను. ఇక్కడినుంచి దూకి చచ్చిపోగలను. కాని క్రింద ప్రవహిస్తున్నది నది. నాకు బెయ్యడమొక్కటే నేర్పురు చెందదు. ఈతా పాడుకేరినావి నీటిలో ఈదులాడటం వచ్చు.

సిగరెట్టు వెలిగించి ఖాళీ పెట్టె ప్రవాహంలోకి విసిరేశాను. బహుశా యిది నా జీవితంలో ఆఖరి సిగరెట్టు. అనుభవిస్తున్న చివరి సంధ్య. ఎర్రగా జారిపోతున్న సూర్యుడు ఆఖరిసారిగా నన్ను గమనిస్తున్నాడు. దారావి ఘోరమైన చావు చావాలి. ఇది పల్లెటూరు. ఇక్కడ రైళ్ళు లేవు. వదిమైళ్ళలోగా బస్సులు లేవు. విషం నాకు ఎవరిస్తారు?

నన్ను నిర్దయగా చంపుకుంటాను. అప్పటికయినా లోకానికి బుద్ధివస్తుంది. నాకు లోకం జాలి అక్కర్లేదు. దానికి జ్ఞానోదయం కలగటం కావాలి.

గభాలున నీటిలోకి దూకేసి, యీదులాడేందుకు ప్రయత్నించకుండా, అవయవాలన్నీ బిగపెట్టి బిగుసుకుంటాను. బహుశా మూడు నిముషాలు తపతప కొట్టుకుంటాను. మునిగిపోతాను. అంతే.

లేచి నిల్చున్నాను. "భగవంతుడా" అని ఒక్కసారి అరిచి గాలిలోకి ఎగరబోయాను. ఇంతలో ఏదో అలికిడి అయింది. గాజులూ, కడియాలూ కలిసి చేసినచప్పుడు. తలత్రిప్పి చూసేసరికి చదువూ, సంస్కారం, కేవలం కనబడుతూన్న ఒకయువతి నా వంకకు నిర్లక్ష్యంగా వస్తోంది. భయపడి, రాయిమీద కూలబడ్డాను. ఎవరినీ లెక్క చేయనట్లు, గబగబా నడిచివస్తోంది.

చివరకు వచ్చి, నా ప్రక్కన నిల్చుంది.

ఈ నిర్జన ప్రదేశంలో ఒక యువతి, నేను. నా ప్రయత్నానికి ఆటంకం కలిగినందుకు చికాకుపడుతూ, విసుగ్గా చూశాను. ఆమెకూడా నావంక చూసింది. అందులో నాకే భావం కనబడలేదు.

ఎవరిపిల్లో తెలియదు. ఇక్కడికి ఒంటరిగా రావలసిన అవశ్యకత ఏమిటో తెలియదు. కొత్తగా కనిపిస్తున్న నన్ను చూసి ఏమనుకుందో తెలియదు.

గభాలున గాలిలోకి ఒక్క ఎగురు ఎగిరినీటిలోకి దూకేసింది.

ఒక్క క్షణం పాటు నా మతిపోయినట్లయింది. మరు క్షణంలో కర్తవ్యం నిశ్చయించుకుని నేనూ క్రిందకు దూకేశాను.

బరువుకు నీళ్ళు బాధతో 'కుయ్యో'మని అరిచినట్టయింది. వర్దుకుని నలుప్రక్కలా చూశాను. కొన్ని గజాలదూరంలో మునుగుతూ తేలుతూ యువతి! ఈది మీదుగా ఎగ్రబాకి ఆమెను సమీపించి బుజాలు పట్టుకున్నాను. పెనుగులాడసాగింది. ఏమిటో అరుస్తోందికూడా. నేను లెక్క చేయకుండా ఈడ్చుకుంటూ తీరానికి తెచ్చాను. ఆమె యీ పెనుగులాటలో నన్ను ఎంత బాధ పెట్టిందీ తీరానికి చేరితేగాని తెలియలేదు.

తడిసిన దుస్తుల్లో ఒడ్డున నిలబడి నావంక కోపంగా చూస్తోంది. నేను ఆయాసంతో వగరుస్తూ "ఛీ ఏం పనో" అన్నాను.

# ప్రకృతి-వికృతి

## కొమ్మూరి వేణుగోపాలరావు

నువ్వు చేసిన పని బాగుందా?"

"ఏం చేశాను? ఒక ప్రాణిని రక్షిద్దామని కోరుకోవటం తప్పా?"

"ఎవరిని రక్షిద్దామనుకున్నావు?"

"నిన్నే. చచ్చిపోవటానికి దూకేవుగా"

ఒక్క క్షణం నా ముఖంలోకి నిదానించి చూసింది. తరువాత విరగబడి నవ్వింది. నవ్వులో యించుమించు క్రిందపడి దొర్లేటంత పని చేసింది.

"ఎందుకు నవ్వుతావు?" అన్నాను కసిగా.

"నీ తెలివి చూసి"

నేను ఆశ్చర్యంగా "నీకూ ఎలా తెలిసింది నా తెలివితక్కువని గురించి?" అన్నాను.

"లేకపోతే. లోకంలో ఎవరైనా కావాలని చచ్చిపోతారా?" అంది.

"ఎందుకు చచ్చిపోరు? వల్లమాలిన బాధ లుంటే?"

ఆమె ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసింది. "బాధలా? మనుషులని చచ్చిపోయేటట్టు చేసే బాధలా? అసలు బాధలెందుకు వుండాలి?"

"ఒకటా కారణం? వేనకు వేలు."

ఆమె మళ్ళా విరగబడి నవ్వింది. "నీకున్నాయా బాధలు?" అంది.

"అన్నీ బాధలే. అనుకున్నది చదవలేక పోయాను. అనుకున్నది సాధించలేక పోయాను. నన్ను నమ్మిన వాళ్ళందరికీ ఖేదం కలిగించాను. ఈర్ష్య, తీరని అశాంతి. నాలో తపన నీకేం తెలుసు? చివరకు ఆలోచించటం తప్ప ఇంకేమీ చేయటం చేతకాని వాడు చావకేం చేస్తాడు?"

"ఎందుకు నీ గొంతు వొణుకుతోంది?"

"బాధ, ఆరాటం."

"పెళ్ళయిందా?"

"అయింది. భార్య నన్ను విడిచి వెళ్ళి పోయింది."

"సుఖం కోసం."

"మళ్ళా వస్తుందా?"

"వచ్చేందుకు నేను వుండనుగా?"

"వుండక ఏమవుతావు?"

నేను జాలిగా కొరుక్కుని "ఏమోత" అన్నాను.

"ఓహో. చచ్చిపోతావా?" అంటూ కిలకిలమని నవ్వి, కష్టంమీద ఆపుకుని "అందుకేనా కొండెక్కి యోచిస్తున్నావు?" అంది.

నేను స్తబ్ధుగా వూరుకున్నాను.

కొంచెం ఆగి, తల విదిలించి "పిచ్చి నవ్వా. మనుషులకు బాధ లేమిటి? వాళ్ళేమైనా పక్షులా? పిల్లులా?" అంది.

అప్పుడు నాకు జ్ఞాపకం వచ్చి "మరి నువ్వు అక్కడినుంచి ఎందుకు దూకావు...?" అన్నాను.

"సరదాకి. తెలిక?"

"నీకు యీత వచ్చా?"

"ఒక్క యీతేమిటి? కత్తిసామూ, కర్రసామూ అన్నీ వచ్చు."

"ఛీ, అదేమిటి?"

"అవును. నాకు అన్నీ వచ్చు. రోజూ కొండమీదనుంచి నదిలోకి దూకి ఆడుకుంటా. పెద్ద పెంగాయనవి, రక్షించాలని వచ్చాడుట, రక్షించాలని...ఏం మనుషులూ ఏవో బాధలంట, చచ్చిపోతారంట, అసలు బాధ లెందుకుంటా యీ...పిచ్చివాళ్ళు" అంటూ యిహ నా ఉనికిని గమనించకుండా గబగబా కొండపైకి ఎక్కిపోసాగింది.

నేను నిర్ఘాంతపోయి నిల్చున్నాను. పసివాయి, పదిహేనేళ్ళకేమీ తక్కువుండవు. బాధలంటే తెలియవు. అవి మనుష్యుని చావమని పీడిస్తాయని తెలియదు. ఎవరీ అదృష్టవంతురాలు?

ఆమె కొండపైకి ఎక్కుతూండటం కాసేపు గమనించి నిట్టూర్చి, తిరుగు ముఖం పట్టాను.

కనుచీకటి పడుతూంటే వరికి స్నేహితుని యింటికి చేరాను. అతను లోపలినుంచి దీపం పట్టుకొచ్చి పెడుతూ "ఎంత దూరంపోయి వచ్చావు?" అన్నాడు.

నా ప్రయత్నం, నా ఆలోచన కప్పిపుచ్చి మిగతా ఆమె గురించి అంతా వివరించి "ఎవరు?" అని అడిగాను.

"అదా? దాన్ని చండి అంటారు"

"అదేం పేరు?"

"దానికా పేరే యిష్టం. వాళ్ళ నాన్న వస్తాద్. కూతురికి చిన్నప్పటి నుంచీ సాము గరిడీలు నేర్పించాడు. రోజూ నదిలో పడి యీదులాడుతూంటుంది."

"పెళ్ళయిందా?"

"లేదు. ఏం చేసుకుంటావా?" అని తన చమత్కారానికి తగలబడి నవ్వాడు.

నా మనసంతా విపరీతమైన ఆలోచనలతో నిండిపోయింది. ఇటువంటి సుఖజీవులున్న భూమిమీద నివసిస్తూ నేనెందుకు చావాలని కోరుకోవాలి? నేనెందుకు వ్యథిత హృదయాన్ని భరించాలి? బలేవాడినే ఎక్కడో మూర్ఖాతిమూర్ఖుణ్ణిలాగా వున్నాను. కష్టాలని పటాపంచలు చేసివేసి జీవిత పరమావధిని సాధిస్తాను. నేను మనిషినని రుజువు పర్చుకుంటాను.

కొండ ఎక్కుతూ ఆ సంతోషకరమైన జీవి కళ్ళముందు గోచరించసాగింది.

ముఖం ప్రక్కకి తిప్పుకుని కళ్ళు తుడుచుకున్నాను.

* * *

లోకంమీద విరుచుకుపడ్డాను. నాలో శక్తులన్నీ బయటకు పెల్లుబికినాయి, ఆలోచన దానంతట అదే ఆగిపోయింది. మాటకారితనం ఎలావచ్చిందో వచ్చింది, చెమటలు కోడ్చిపని చేసినా మనసు కుస్సురనదు. అర్ధరాత్రినిద్రలేచి పుస్తకాలు ముందేసుకుని కూర్చోవడం సరదా అయింది. చిన్నప్పటి కార్యకలాపాలన్నీ ఆచరణలోకి వచ్చాయి. గతస్మృతులు వికారంగా వున్నాయి. భార్య గుర్తుకు వచ్చినప్పుడు "వెర్రిది" అని స్ఫురించేది. రకరకాల స్నేహితులు ఏర్పడ్డారు. అందంగా, ఆరోగ్యంగా వుండసాగాను. పరిస్థితు లంటూ యిదివరకు వేటిని చూసి ఝడిశానో వాటిని ఒక్క తాపు తన్నాను. రోజుకు ఎన్ని గంటలకాలంగా మాట్లాడినా అలిసిపోవటం లేదు. ఎప్పటిదప్పుడు మరిచిపోవటం కష్టమనిపించటల్లేదు. భావయుక్తంగా నవ్వటం అబ్బింది. ఎప్పుడైనా ఒంటరిగా అలా షికారు పోతున్నప్పుడు గర్వంతో, ఆనందంతో శరీరం పొంగు



# ★ ప్రకృతి - వికృతి ★

తున్నట్టువుంటేది. ఇతరులమీదజాలితల్చాలని వుంటేది. నాకు నేను అర్థం కాకూడదని పించేది. క్లబ్బుల్లో నేను, ఆటలాడుతూ నేను సమావేశాల్లో నేను, పుస్తకాల పారాన్ని తిల్చివేస్తూ నేను, గాఢ నిద్రపోతూ నేను, అమిత ఏకాగ్రతతో నేను, ఊళ్లు తిరుగుతూ నేను, రకరకాల వ్యాపారాలలో నేను.

నాకే కాదు, ఎవరికీ అర్థంకాని నేను.

*   *   *

సరిగా ఆరేళ్ల తర్వాత మళ్లా ఆ గ్రామానికి పోవటం తటస్థించింది. స్నేహితుడు నన్ను కౌగలించుకున్నాడు. అతని పిల్లలందరికీ ఖరీదైన బహుమతు లిచ్చాను. ఎవరికీ యివ్వని బహుమానం ఒకటే వుంది. అది తీసుకొని ఉల్లాసంగా సాయంత్రం కొండమీదకు షికారు పోయాను. సరిగ్గా ఒకనాడు నిల్చున్నటుగా శిఖరంమీద నిల్చున్నాను. అస్తమిస్తూన్న సూర్యుడు మనోహరంగా వుండుతున్నాడు.

ఏదీ? రాదేం? నాలో ఆశాజ్యోతిని వెలిగించిన యువతి, చిరునవ్వు తప్ప అన్యమెరుగని ఆ యువతి, ఆ చండి రాదేం?

ఒకసారి క్రిందికి చూచాను. అందమైన నది భయంకరంగా ప్రవహిస్తోంది. భయం మరిచిపోయిన నాకు భయం కలిగింది. కొంచెం వెనక్కు జరిగి నిలబడ్డాను.

క్రమంగా చీకటికూడా పడింది. ఏం లాభం? నా ఆతురత నిరాశగా మారింది. జాగ్రత్తగా దిగివచ్చాను.

ఆ రాత్రి మెల్లగా స్నేహితుడిని కదిపాను. బిగ్గరగా నవ్వి "ఓహో ఇంకామరిచిపోలేదా? ఆడవాళ్లు ఎల్లప్పుడూ యిక్కడే వుంటారా? పెళ్లి చేసుకుని వెళ్ళిపోయింది." అని నా భుజం చరిచాడు. అది అతని వ్యక్తిత్వం.

"ఎక్కడికి?"

"ఏమో. ఎంతమంది పిల్లలు ఎక్కడికి పోయినారో" అని వీపు చరిచాడు ఈసారి.

ఆశ్చర్యం. ఇన్నాళ్లూ ఆమెకు పెళ్లియి వుంటుందని నాకెందుకు తట్టలేదు?

ఆమె తండ్రిని కనుక్కుంటే ఆమె ఉనికినిగురించి తెలియకపోదు. కాని సభ్యతగా వుండదు. ఆమెను కలుసుకోవాలన్న కోరికను నాలోనే యిముడ్చుకుని పూరుకున్నాను.

అంత ఖరీదుపెట్టి తెచ్చిన బహుమతి ఏమిచేయాలో పాలుపోలేదు. ఇహ ఆమెను కలుసుకునే ఆశ కూడా లేదు. బరువు గుండెలో స్నేహితుడి దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాను.

ఇది జరిగిన ఏడాదిన్నరకు ఒకసారి కారు డ్రైవు చేసుకుంటూ బజారుగుండా వస్తున్నాను. ఒక చోట జనం గుమిగూడి వున్నారు. సంగతేమిటో తెలుసుకుందామని కారు దిగిచూశాను. ఎవరో ఆత్మహత్య చేసుకున్నారు, లారీ క్రింద కావాలని పడి. శరీరమంతా తుత్తునియలైవుంది. స్త్రీ. ముఖం మాత్రం రూపం చెడలేదు. పరికించిచూస్తే నరికి ఒక్కసారి గుండె ఆగినంత పనయింది. అదే యువతి. ఆమెనుగురించి తెలిసిన ఎవరో ఆమె పడిన కష్టాలని గురించి యితరులకు హృదయ విదారకంగా చెబుతున్నారు. అటువంటి బాధలు పగవాళ్ళకు కూడా వద్దంటున్నాడు.

ఇంతలో గుబురుగా గడ్డం పెరిగిన పొట్టి మనిషి ఒకడు అక్కడికి వచ్చి, అంతా చూసి పీడ వదిలిపోయిందీ. చావవే, చావు. ముదనష్టపుదానా!" అంటూ అరుస్తూ తిడుతూ అక్కడినుంచి పోబోతూంటే పోలీసులు ఆపటం కళ్ళబడింది.

నాకు ఎందుకో ఆమె పాదాలు కళ్ళకు అద్దుకోవాలన్నంత ఆప్యాయత పెల్లుబికింది. తోసుకుని ముందుకుపోయి మొకాళ్ళమీద వంగాను కాని ఆమె పాదాల ఆకృతి ఎక్కడా కనబడలేదు.

జీవితం మనిషిని ఎట్లా దగాచేస్తుంది? ఎట్లా గారడీ చేస్తుంది? ఒకరు ఎప్పుడూ ఒకరుగా వుండలేరా? ఉండనివ్వదా లోకం? పోనీ విధి అంటారే అది.

ఇంటికి వచ్చి తీరుబా తలుపులు తెరిచి చూశాను. ఆమె కోసం కొన్న ఖరీదైన బహుమతి ధగధగ మెరిసి పోతూ అక్కడ వుంది. వీడున్నత విశ్వాసి ఉన్నాను మళ్లీ ఒక్కసారి కళ్ళలో నీళ్లు గిర్రున తిరిగాయి. ★




## సుఖజీవితసేవ

భారత "సిద్ధవైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

## "మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.

**డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,**

5/22, మేల్‌మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, నీ సరియైన దర్యమనుగురించిన్ని నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితసారము, నీ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోరకాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.**